ANDHRA JYOTHI

9 MAY 2020

## ఫుట్ శానిటైజర్





పక్క చిత్రంలోని వ్యక్తి యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా. ఎక్సర్‌సైజ్ చేస్తున్నారనుకుంటున్నారా... కాదు అది ఫుట్ శానిటైజర్. ఆ యంత్రం మీద కాలుపెట్టి పైన చెయ్యి పెడితే శానిటైజర్‌లోని రసాయనం చేతిలో పడుతుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షోలన్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు తయారు చేసిన ఈ పరికరం ఆకట్టుకుంటోంది.

- యానాం

## పుదుచ్చేరి నుంచి యానానికి ప్రత్యేక బస్సు

- చెక్ పోస్టు వద్ద స్క్రీనింగ్
- హోమ్ క్వారంటైన్‌కు తరలింపు

యానాం, మే 8: లాక్‌డౌన్ నేపథ్యంలో పుదుచ్చేరిలో చిక్కుకున్న విద్యార్థులు, కూలీలు, ఉద్యోగులు యానాం చేరుకున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు చొరవతో ప్రభుత్వం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసింది. శుక్రవారం మధ్యాహ్నం 25మంది విద్యార్థులు, పలువురు కూలీలు, ఉద్యోగులు బస్సులో యానాం చేరుకోగా పరిపాలనాధికారి శివరాజ్‌మీనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి రక్షణగా ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చారు. యానాం వైఎస్సార్ చెక్ పోస్టు అధికారులు స్క్రీనింగ్ టెస్టులు చేసి వారిని హోమ్‌క్వారంటైన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్పీ భక్తవత్సలల్, సీఐ గూటం శివగణేష్ పాల్గొన్నారు.



స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్న వైద్యబృందం

ENADU

9 MAY 2020

## కాలు పెట్టు.. శానిటైజర్ పట్టు



యానాంలోని బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు, సిబ్బంది కలిసి పీవీసీ పైపులతో దీన్ని తయారు చేశారు. కిందిభాగంలో ఉన్న పైపును కాలుతో తొక్కగానే పైనున్న సీసాలో నుంచి శానిటైజర్ వచ్చేలా ఏర్పాటు చేశారు. దీనిని పరిపాలనాధికారి శివరాజ్ మీనా శుక్రవారం ప్రారంభించారు.

- న్యూస్‌టుడే, యానాం

**యానాం:** లాక్‌డౌన్ కారణంగా పుదుచ్చేరిలో చిక్కుకున్న 25 మంది విద్యార్థులు శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక బస్సులో యానాం చేరుకున్నట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

**యానాం:** జిక్రియానగర్‌లో నిత్యావసరాలను ఎస్. పి. రెడ్డి పంపిణీ చేశారు.

PRAJA SAKTHI

9 MAY 2020

## యుపికి చెందిన వ్యక్తి మృతి

**యానాం :** యానాంలో కొన్నేళ్లుగా నివాశం ఉంటున్న యుపికి చెందిన జితేందర్‌సింగ్(35) శుక్రవారం మృతి చెందాడు. రక్తపు వాంతులు అవ్వడంతో అతన్ని కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే మృతి చెందాడు. గతంలో ఆయనకు కరోనా పరీక్షలు చేయడా నెగిటివ్ వచ్చిందని వైద్యులు తెలిపారు. అయినప్పటికీ మరోమారు వైద్యపరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.

**యానాం :** స్థానిక జిక్రియ నగర్‌లో గల ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. డైరెక్టర్ ఎస్‌వి.రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లాక్ డౌన్ వలన ఇబ్బందులకు గురి అవుతున్న వికలాంగ విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ ఎన్.ప్రియాంక, తాతారావు, శ్రీనివాస్, శ్రీదేవి, జయలక్ష్మి, రవితేజ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRABHA

9 MAY 2020

## సేఫ్టీ శానిటైజర్ పరికరాన్ని ప్రారంభించిన ఆర్ఏఓ



**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ విద్యార్థులు తయారు చేసిన సేఫ్టీ శానిటేషన్ పరికరాన్ని పరిపాలన అధికారి శివరాజ్ మీనా శుక్రవారం ప్రారంభించారు. స్థానిక పరిపాలన అధికా రి కార్యాలయం లో యూ పీ పివిసి పైపులు తో తయారు చేసిన సేఫ్టీ ఫుట్ ప్రెషర్ లిక్విడ్ పరికరాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సోలన్, ఇది తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఆ యన మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా పబ్లిక్ కార్యల యా ల వద్ద ఉపయోగించే వారి నుండి వైరస్ వ్యాప్తి చెం దకుండా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.